ICAR | CIBA

# తెల్లమచ్చల వ్యాధి

## తెల్లమచ్చల వ్యాధి

తెల్లమచ్చల/ వైట్ స్పాట్ వ్యాధి (డబ్ల్యూఎస్ డి) ప్రపంచవ్యాప్తంగా సాగు రొయ్యలలో కలుగు తీవ్రమైన వైరల్ వ్యాధి. పినైడ్ రొయ్యలు (మోనోడాన్, వన్నామి, ఇండికస్ మొదలైనవి) మరియు పీతలు వంటి చాలా క్రస్టేషియన్స్ కు డబ్ల్యూఎస్ డి వ్యాధికి గురికావచ్చు. రొయ్యలలో అన్ని జీవిత దశలలో ఈ వైరస్ సోకవచ్చు.



పి. మోనోడాన్ కేరపేస్ పై వృత్తాకారంలో తెల్లటి మచ్చలు

## డబ్ల్యూఎస్ డి వ్యాధికి కారణం ఏమిటి?

వైట్ స్పాట్ సిండ్రోమ్ వైరస్ (డబ్ల్యూఎస్ఎస్ వి) అని పిలువబడే ఒక వైరస్ వలన తెల్లమచ్చల వ్యాధి, కలుగుతుంది.

ఇది నిమావిరిడే కుటుంబానికి చెందిన విస్పొవైరస్ జాతి కి చెందిన జంట పోగులు కలిగిన డి ఎన్ ఎ వైరస్



డబ్ల్యూఎస్ఎస్ వి వ్యాధి సోకిన పి.వన్నామి



కేరపేస్ పై తెల్లని మచ్చలు

## డబ్ల్యూఎస్ డి వ్యాధి లక్షణాలు?

వ్యాధిబారిన పడిన రొయ్యలలో ఆకలి మందగించుట, చురుకుదనం తగ్గి, రొయ్యలు ఎరుపు రంగులోకి మారిపోవుట మరియు గుల్ల, ఇతర బాహ్య శరీర భాగాలపై తెల్ల మచ్చలు ఏర్పడటం వంటి లక్షణాలను గమనించవచ్చు. పసిఫిక్ తెల్ల రొయ్యలు లేదా వన్నామి రొయ్యలలో, తెల్ల మచ్చలు స్పష్టంగా కనిపించకపోవచ్చు. వ్యాధి సంక్రమించిన 2-3 రోజుల తర్వాత రొయ్యలలో మరణాలు మొదలై 5-7 రోజులలో 80-90 శాతం మరణాలు సంభవిస్తాయి.



## ఎలా డబ్ల్యూఎస్ డి వ్యాప్తి చెందుతుంది?

డబ్ల్యూఎస్ డి సమాంతర మరియు నిలువు జంట విధాన మార్గాల ద్వారా సంక్రమించవచ్చు.

డబ్ల్యూఎస్ డి వ్యాధి సోకిన తల్లి రొయ్యల నుంచి పోస్ట్ లార్వేకు నిలువు మార్గంలో సంక్రమిస్తుంది. అందువలన ,ఎల్లప్పుడూ పిసిఆర్ పరీక్షించిన విత్తనాలను మాత్రమే చెరువులలో స్టాక్ చేయడం మంచిది.

ప్రధానంగా రోగ వాహక జంతువులు లేదా వ్యాధి సోకిన జీవుల మాంస భక్షణ వలన వ్యాధి సమాంతరంగా వ్యాపిస్తుంది. సముద్రపు మరియు ఉప్పునీటి పీతలు, స్క్విల్ల, కోపిపాడ్స్ వంటి అనేక జలచరాలు డబ్ల్యూ ఎస్ ఎస్ వి యొక్క హోస్ట్ లు లేదా రోగ వాహక కారకాలుగా వుంటాయి. క్రేఫిష్ మరియు మంచినీటి రొయ్యలు, స్కాంపి కూడా డబ్ల్యూ ఎస్ ఎస్ వి రోగ వాహకాలుగా పనిచేయగలవు.బాలనస్ మరియు పాలీకీట్ వంటి నాన్-ఆర్త్రోపోడ్ జలచరాలు కూడా రోగ వాహకాలుగా పనిచేస్తాయి. ఈ రోగవాహక జీవులు డబ్ల్యూఎస్ఎస్ వి వైరస్ ను సాగు రొయ్యలకు వ్యాపింపచేయగలవు. అందువలన, నీటిని వడపోత మరియు కంచె ద్వారా రోగవాహక జీవులను చెరువులలో ప్రవేశించడం నిరోధించడం మంచిది.



డబ్ల్యూఎస్ఎస్ వి వ్యాధి సోకిన పి. మోనోడాన్



అత్యవసర పంట పట్టుబడి

## డబ్ల్యూఎస్ డి వ్యాధిని నిరోధించడడం ఎలా?

**డబ్ల్యూఎస్ఎస్ వి కొరకు చికిత్స లేదు. అందువల్ల, వ్యాధి నివారించడానికి నివారణ మాత్రమే మార్గం. క్రింది ఆచరణాత్మక పద్ధతులు వ్యాధిని నివారించడానికి సహాయపడతాయి**

- డబ్ల్యూ ఎస్ ఎస్ వి తడి నేలలో మనగలుగుతాయి. చెఱువు తయారీ విధానంలో సరిగ్గా చెఱువు ఎండబెట్టడం, సున్నం ఉపయోగించటం మొదలైనవి పాటించటం. చెఱువు మట్టి పూర్తిగా ఎండిపోవడానికి, రొయ్యసాగు అంతరపంటల మధ్య తగినంత సమయం అనగా కనీసం మూడు నుంచి నాలుగు వారాల కాలం ఉండాలి.
- వ్యాధి వాహకాలైన సహజసిద్ధంగా లభించే రొయ్యలు, పీతలు, క్లామ్స్, కోపిపాడ్స్ మరియు యితర క్రస్టేషియన్ జాతి జీవులు చెరువులలో వుండటాన్ని నివారించాలి
- చెరువులోని ప్రతి నీటిచుక్కని 30 ppm కాల్షియం హైపోక్లోరైట్ తో క్రిమిసంహారక చేయాలి
- పిసిఆర్ పరీక్షించిన డబ్ల్యూ ఎస్ ఎస్ వి లేని ఆరోగ్యకరమైన పోస్ట్ లార్వాలను మాత్రమే చెరువులలో స్టాక్ చెయ్యాలి
- రిజర్వాయర్ చెరువులు, పక్షి మరియు పీత కంచెలు (ఫెన్సింగ్), మనుష్యులు, ఉపకరణాలు మరియు యంత్రాల యొక్క సరైన పారిశుధ్యం ద్వారా ఖచ్చితమైన బయోసెకక్యూర్టీ చర్యలు పాటించాలి.
- మంచి నీటి నాణ్యత, సరైన మేత ఉపయోగము మరియు రొయ్యల ఆరోగ్యము క్రమం తప్పక పర్యవేక్షణ మొదలైన ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలి
- తక్కువ నీటి లోతు, అధిక సాంద్రత, నాసి రకం నీటి నాణ్యత మరియు అధిక ఉష్ణోగ్రత వంటి ఒత్తిడి పరిస్థితులను నివారించాలి
- తగిన మరియు రుజువు నిరూపితమైన ప్రోబయోటిక్స్ మరియు ఇమ్యూనోస్టిములంట్స్ యొక్క వాడకం సహాయపడవచ్చు.
- సాగు కాలంలో డబ్ల్యూ ఎస్ ఎస్ వి కోసం రొయ్యలను పరీక్షించాలి. జీవించివున్న మరియు మరణించుటకు సిద్ధంగావున్న నమూనాలను ఇథైల్ ఆల్కోహాల్ లో సేకరించి ప్రయోగశాలలలో పరీక్షించడానికి పంపవచ్చు

## డబ్ల్యూ ఎస్ ఎస్ వి వ్యాధి సంభవించినప్పుడు ఏమి చేయాలి?

- డబ్ల్యూ ఎస్ ఎస్ వి వ్యాధి సంభవించిన సమయంలో, చెరువులో నీటి నాణ్యతను కాపాడుకోవడానికి మేత తగ్గించాలి. pH ను 7.5 కన్నా ఎక్కువ వుంచడానికి సున్నం వుపయోగించాలి .
- వ్యాధి సంభవించినప్పుడు పరస్పర కలుషిత కాలు ష్యాన్ని నివారించడానికి, చుట్టుపక్కల రైతులు నీటి మార్పిడిని నివారించాలి మరియు వ్యాధిబారిన పడిన పొలాల నుండి ఎటువంటి పరికరాలు (వలలు, ట్యాంకులు, పంపులు, పడవ, మొదలైనవి) వుపయోగించకూడదు.
- మరణాల రేటు వేగంగా పెరుగుతుంటే, ప్రధాన నీటి వనరులోకి వ్యాధి సోకిన నీటిని చేరకుండా, అత్యవసరంగా కాస్ట్ నెట్ ద్వారా పంట పట్టుబడి చెయ్యాలి .
- చనిపోయిన జంతువులను తొలగించి, వాటిని చెరువులు నుండి దూరంగా పాతిపెట్టాలి .
- చెరువు నీటిని బ్లీచింగ్ ( 2-3 రోజులు 2-3 పి.పి.ఎం క్లోరిన్ ) ద్వారా శుభ్రపరచాలి తరువాత, ఒకరోజు ఏరేషన్ చేయాలి.
- పొరుగు రైతులకు రొయ్యల వ్యాధి సమస్యలు, అత్యవసర పంట పట్టుబడి మరియు నీటిని వదిలిపెట్టు సమయం మరియు తేదీల గురించిన సమాచారం అందించాలి. చెరువు నీటిని సామూహిక నీటి వనరులలోనికి విడిచే ముందు వ్యర్థజలాల శుద్ధి వ్యవస్థ (యి టి ఎస్) ద్వారా శుభ్రపరచాలి



“ఆహారం, ఉపాధి మరియు శ్రేయస్సు కోసం సెలైన్ వాటర్‌షెడ్”

**ICAR-Central Institute of Brackishwater Aquaculture**

(ISO 9001:2015 certified)

Indian Council of Agricultural Research,

75, Santhome High Road, MRC Nagar, Chennai 600 028 Tamil Nadu, India

Phone: +91 44 24618817, 24616948, 24610565 | Fax: +91 44 24610311

Web: www.ciba.res.in | Email: director.ciba@icar.gov.in, director@ciba.res.in

Follow us on : /icarciba